క్లుప్తంగా

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

బద్వేలు అర్బన్ : వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ రూరల్ నాయకులు పెద్దపోలిరెడ్డిలు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బద్వేలులో సిద్ధం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, వైవీయూ పాలక మండలి సభ్యులు కె.సి.సుబ్బారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాశ్రీరాములు, డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా రామాంజనేయులు

కలసపాడు : స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా గొంట్లా రామాంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యులు సత్యనారాయణ, సుబ్బారావు, రాజేష్, గగ్రెనారాయణ, వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

బద్వేలు అర్బన్ : క్షణికావేశంలో చేసిన తప్పులను సత్ప్రవర్తనతో మార్పు తెచ్చుకుని సమాజంలో మెలగాలని, అప్పుడే తమ జీవితానికి సార్థకత ఉంటుందని సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.గాయత్రిలు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం సబ్ జైలును తనిఖీ చేసి ఖైదీలను పరామర్శించారు. కార్యక్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీహరి, బీసీ హాస్టల్ వార్డెన్ ప్రసాద్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు రామకృష్ణయ్య సేవా భావం గొప్పది

చాపాడు : మండల కేంద్రానికి చెందిన గూడూరు రామకృష్ణయ్య సేవా భావం గొప్పదని రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు కుళ్లాయిరెడ్డి అన్నారు. స్థానిక గూడూరు అప్పయ్య గారి సుబ్బరాయుడు జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం గూడూరు రామకృష్ణయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన రిటైర్డు హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాలకు స్థలం ఇచ్చి నేడు ఎందరో భవిష్యత్తులను నిలబెట్టారన్నారు.

వృద్ధాశ్రమానికి ఫ్యాన్లు, దోమతెరలు వితరణ

రాజుపాళెం : మండలంలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని వృద్ధాశ్రమానికి ప్రొద్దుటూరు కొర్రపాడు రోడ్డులో ఉన్న రమణ మహర్షి ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారంతో శుక్రవారం హెల్పింగ్ హ్యాండ్స్ కార్యక్రమంలో భాగంగా 5 ఫ్యాన్లు, గ్యాస్‌స్టౌ, దోమతెరలు అందించారు. ఈ సందర్భంగా తమ వృద్ధాశ్రమానికి సహకారం అందించిన వారికి వృద్ధాశ్రమం నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవిప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీమా అందజేత

ప్రొద్దుటూరు : మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఎస్సీ కాలనీకి చెందిన జగజెట్టి నిర్మలకు వైఎస్సార్ బీమా పథకం ద్వారా శుక్రవారం రూ.లక్ష నగదును వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి అందించారు. ఆమె భర్త సామేలు ఇటీవల మృతి చెందారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో నాగార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

పోరుమామిళ్ల : పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, అడ్వకేట్ ప్రభాకర్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, సర్పంచ్ పీరయ్యల ఆధ్వర్యంలో మండలంలోని కవలకుంట్ల గ్రామానికి చెందిన గోపు చినరాయుడు, కొంత మంది గ్రామస్తులు శుక్రవారం తెలుగుదేశం నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు.

భిన్నత్వంలో ఏకత్వమే భారత జాతి గొప్పదనం



ప్రొద్దుటూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ప్రొద్దుటూరు : ఇళ్ల పట్టాలు ఇస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి



బద్వేలులో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



ప్రొద్దుటూరు క్రైం : జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాజీ సైనికులు



దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు



మైదుకూరు: బహుమతులతో వేమన పద్య పోటీల విజేతలు



కలసపాడులో జాతీయ జెండా ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



దువ్వూరు : గణతంత్ర దినోత్సవంలో ఎంపీపీ జయచంద్రారెడ్డి, అధికారులు



ప్రొద్దుటూరు : మాట్లాడుతున్న మల్లెల ఝాన్సీ రాణి

ప్రొద్దుటూరు : ఎన్ని మతాలు, కులాలు, ఆచార వ్యవహారాలు ఉన్నా భిన్నత్వంలో ఏకత్వమే భారత జాతి గొప్పతనమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయులమందరం భరత మాత ముద్దు బిడ్డలం అన్నారు. ప్రతి ఐదేళ్లకోసారి ప్రజాస్వామ్య పద్ధతిలో తమకు కావాల్సిన ప్రభుత్వాన్ని ప్రజలు ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ, స్వతంత్రత ప్రపంచంలో ఎక్కడా లేదని, ఈ దేశంలోనే ఉందన్నారు. దేశ సంపదను, సంస్కృతి, సాంప్రదాయాలను, గౌరవాన్ని కాపాడటానికి మనందరం కృషి చేయాలని తెలిపారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, కమిషనర్ వెంకటరమణయ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్‌పీసీపీ మెంబర్ కాకర్ల నాగేశ్వారెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

- 12వ వార్డు సచివాలయం వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి కసిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- ఒకటో వార్డు సచివాలయం వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గోనా ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.
- విన్ తైక్వాండో అకాడమిలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈనెల 20, 21 తేదీల్లో నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో మిథున్, నిహాల్, మాన్వి (సిల్వర్), తనష్, సాత్విక్ (బ్రాంజ్), దక్షత, సత్యభామ (గోల్డ్) ప్రతిభ చాటారు. వీరిని ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ విద్యుత్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పీవీ మురళి మోహన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాబు అభినందించారు. విన్ తైక్వాండో అకాడమి కోచ్ కమాల్, సంతోష్ పాల్గొన్నారు.
- స్థానిక మైదుకూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య, న్యాయవాది, కథారచయిత దాదాహయాత్, సీపీఐ ఏరియా కార్యదర్శి సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ప్రొద్దుటూరు కల్చరల్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు కార్యాలయాలపై మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. దేశనాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి పేర్కొన్నారు. స్థానిక ఉషోదయ హైస్కూల్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. సోషియల్ ఫెయిర్, పెట్‌షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల చైర్మన్ వెన్నపూస చక్రపాణిరెడ్డి, కరస్పాండెంట్ విష్ణుప్రియ, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ప్రైమరి ఇన్‌చార్జ్ పార్వతి, ఆర్గనైజర్ కృష్ణతేజ పాల్గొన్నారు.

- రాయలసీమ వ్యాయామ కళాశాలలో నిర్వహించిన గణతంత్ర్య వేడుకల్లో ప్రిన్సిపాల్ రవిశంకర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.
- సాయిరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజీవ్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ సుధాకర్, చైర్మన్ రాజేష్‌లు జెండా ఆవిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

మాజీ సైనికుల ఆధ్వర్యంలో..

ప్రొద్దుటూరు క్రైం : మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోస్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ హైస్కూల్ మైదానంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నేట్ల బాలవీరారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఏపీ పీరయ్య, సెక్రటరీ పి శంకర్‌రెడ్డి, ట్రెజరర్ సాంబశివారెడ్డి, జాయింట్ సెక్రటరి రామేష్‌బాబు, ఇతర సభ్యులు, మాజీ సైనికులు, వీరనారీమణులు పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రిలో..

జిల్లా ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం గణతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంఓ రూపానంద్, నర్సింగ్ సూపరింటెండెంట్ రాణమ్మ, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లలో..

పట్టణంలోని పోలీస్‌స్టేషన్లలో రిపబ్లిక్‌డే వేడుకలు జరిగాయి. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీకాంత్, టూటౌన్‌లో సీఐ ఇబ్రహీం, త్రీ టౌన్‌లో సీఐ వెంకటరమణ, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రమణారెడ్డి, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ యుగంధర్‌లు జాతీయ జెండాను ఎగురేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజుపాళెంలో...

రాజుపాళెం : మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటరెడ్డి, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఇందిరారాణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ తులసి నాగప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకలో ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. అలాగే ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో ప్రజాప్రతినిధులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు ఈ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సాయినాథరెడ్డి, ఇన్‌చార్జి ఆర్‌ఐ అశోక్, ఈఓపీఆర్డీ షాకీర్‌ఆలీఖాన్, ఏపీఓ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

మైదుకూరులో..

మైదుకూరు : మైదుకూరులోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్, మండలంలోని ఏరువ జంగంపల్లె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు భారత మాత, దేశ నాయకుల వేషధారణలో అలరించారు. ఏరువజంగంపల్లె హెడ్ మాస్టర్ వీరగురుమూర్తి విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో వేమన జయంతి నాడు హెడ్‌మాస్టర్ రమాదేవి, తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత తవ్వా ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేమన పద్య పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, పుస్తకాలను బహుమతిగా అందించారు.

సీనియర్ సిటిజన్లకు సత్కారం

ఖాజీపేట : మండలంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఖాజీపేట మేజర్ పంచాయతీలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి చేతుల మీదుగా సీనియర్ సిటిజన్స్ మహబూబ్ బాషా, మాజీ ఉప మండలాధ్యక్షుడు షరీఫ్, రిటైర్డ్ ఎంఈఓ ఉమామహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాకం రామకృష్ణలను ఘనంగా సత్కరించారు. ఖాజీపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి జెండా వందనం చేశారు. ఎస్‌బీఐ, తహసీల్దార్ కార్యాలయంతోపాటు అన్ని ప్రవేటు పాఠశాలల్లో జెండా వందనం నిర్వహించారు. బీరం శ్రీధర్‌రెడ్డి స్కూల్‌లో కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను కనుల పండువగా జరిపారు.

బ్రహ్మంగారిమఠంలో..

బ్రహ్మంగారిమఠం : మండల వ్యాప్తంగా శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు సునంద, మండల పరిషత్ కార్యాలయం వద్ద సూపరిండెంట్ మల్లికార్జన జాతీయ జెండాను ఎగురవేశారు. ఇదే క్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చాపాడు : మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్య ముఖ్య అతిథిగా ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల విద్యాధికారి రవిశంకర్ ఉపోద్ఘాతమిచ్చారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు యామిని, పోలీసుస్టేషన్ వద్ద ఎస్‌ఐ ఆర్‌వీ కొండారెడ్డి, గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ శివశంకర్‌రెడ్డి, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ రవిశంకర్, మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర వేడుకల్లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు ఆకట్టుకున్నాయి.

దువ్వూరులో..

దువ్వూరు : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, బ్యాంకులు, సహకార సంస్థల వద్ద శుక్రవారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ శివప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బద్వేలు అర్బన్ : పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా 75 సంవత్సరాల రాజ్యాంగం ఔనత్యాన్ని గుర్తుచేసుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో, రాచపూడినాగభూషణం డిగ్రీ కళాశాల, అంబేడ్కర్ భవన్ ఆవరణలలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్డీఓ ఆకులవెంకటరమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ భవన ఆవరణలో నూతనంగా నిర్మించిన ప్రహరీగోడను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి, సగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమణమ్మ, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, ఆర్.వి.సాయికృష్ణ, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కాశినాయనలో..

కాశినాయన : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నల్లేరుపోలమ్మ, ఎంపీడీఓ మైథిలి, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రామచంద్రుడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. నరసాపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

కలసపాడులో..

కలసపాడు : స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ నాగమురళి, మాజీ సైనిక ఉద్యోగుల కార్యాలయంలో సైనికాధికారి కె.వెంకటరామిరెడ్డి, సెయింట్ ఆంటోనీస్ పాఠశాలలో కరస్పాండెంట్ చిత్తారాజశేఖర్‌రెడ్డి, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రవీంద్రారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మహబూబ్‌బీ, వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సగిలిసుదర్శన్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో సీఐ చిరంజీవి, ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు.

గోపవరంలో..

గోపవరం : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు దామోదర్‌రెడ్డి, బద్వేలు రూరల్ పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ రవికుమార్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ చెన్నయ్య, అన్ని సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విజేతలుగా ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

బి.కోడూరులో..

బి.కోడూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భాస్కర్‌రావు, జెడ్పీటీసీ ఎస్.దావీదు, ఎంపీపీ కోడూరు చెన్నమ్మ, తహసీల్దారు కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దారు విద్యాసాగర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ వినీత్‌కుమార్‌రాజు, మున్నెల్లిలో మండల ఉపాధ్యక్షుడు ఓ.మాధవరెడ్డి, మేకవారిపల్లెలో మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ రమణమ్మ, పెద్దుళ్ళపల్లెలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు.

అట్లూరులో..

అట్లూరు : స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రవిశంకర్, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్‌ఐ కేసీ.రాజు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుజాతమ్మ, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ విలియంరాజులు జెండా వందనం చేశారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో జెండా వందనం చేశారు.

ప్రభుత్వ హామీలపై అంగన్‌వాడీల హర్షం

దువ్వూరు : డిమాండ్లను పరిష్కరించి ప్రభుత్వం పలు హామీలను ఇవ్వడం పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) మండల కమిటీని ఎన్నుకున్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

బి.కోడూరు : మండలంలోని పెద్దుళ్ళపల్లె దళితవాడకు చెందిన చౌటూరుజ్యోతి నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆమె భర్త నాగరాజు కుటుంబ పరిస్థితిని గమనించిన స్థానిక నాయకులు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ దృష్టికి తీసుకెళ్ళగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపడంతో సీఎం సహాయనిధి కింద రూ.3 లక్షలు మంజూరైంది. అందుకు సంబంధించి శుక్రవారం జ్యోతి భర్త నాగరాజుకు సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.

సేవకు ప్రశంస

మైదుకూరు మున్సిపాలిటీలోని గుంటూరు కొట్టాలుకు చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు డీవీఎస్ నాయుడు, ఖాజీపేట ఎస్ రాజరాజేశ్వర్‌రెడ్డిలకు శుక్రవారం కడపలో జరిగిన గణతంత్ర దినోత్సవాల్లో జిల్లా కలెక్టర్ విజయరామరాజు ప్రశంసాపత్రాలను అందజేశారు. అలాగే బద్వేలు సీఐ విక్రమ్ సింహా, అట్లూరు ఏఎస్‌ఐ రాంభూపాల్ రెడ్డి కూడా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. – మైదుకూరు/ఖాజీపేట



డీవీఎస్ నాయుడు, ఉపాధ్యాయుడు



రాజరాజేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఐ, ఖాజీపేట



రాంభూపాల్‌రెడ్డి, ఏఎస్‌ఐ, అట్లూరు



విక్రమ్‌సింహా, సీఐ, బద్వేలు

ప్రజల సంపూర్ణ మద్దతు సీఎం జగన్‌కే

డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఖాజీపేట : ప్రజా శ్రేయస్సు కోరుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. ఖాజీపేట మేజర్ పంచాయతీలోని ఈబీసీ కాలనీలో రూ.5 లక్షలతో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజల వినతి మేరకు రూ 29.50లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీలను రఘురామిరెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను సంపూర్ణంగా నెరవేర్చడం జరిగిందని అన్నారు. మోసపూరిత హామీలను గుప్పిస్తూ తిరిగి ప్రజలను మోసం చేయాలని చంద్రబాబు చూస్తున్నారని ప్రజలు ఆయనను నమ్మరని తెలియజేశారు. అన్ని కులాలు, పార్టీల వారికి సీఎం జగన్ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. అందుకే వైఎస్ జగన్‌ను మరోమారు సీఎం చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబూబకర్ సిద్దిక్, జిల్లా పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు బి.మహబూబ్ బాషా, సర్పంచ్ చంద్రశేఖర్, నాగిరెడ్డితోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.